## నెల్లూరు ముచ్చట్లు
### విశ్లేషకుడు

### పామాయిల్ ఫ్యాక్టరీ

సామంతు గోపాలరెడ్డి, జెకెరెడ్డి, జెఎస్‌రెడ్డి, ఆదాల రాఘవ రెడ్డిల సంయుక్త యాజమాన్యంలో నిర్మితమైన పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం రేపు (8 తేది) జరుగు తుంది. జిల్లాలోని పామాయిల్ రైతులకు ఇక ఎంతో సౌకర్యం. రైతులు పామాయిల్ తోటల్లో పిలకలు నాటకముందే – వారిలో విశ్వాసం కల్పించడం కోసం ఇంత పెద్ద ఫ్యాక్టరీ నిర్మించారు వారు. వ్యాపార లాభం కంటే, రైతు శ్రేయస్సు, పామాయిల్‌ను విస్తృతంగా ప్రోత్సహించిన మానసిక సంతృప్తి కోసం నిర్మించిన ఫ్యాక్టరీ ఇది. ఇక రైతులు నమ్మకంగా తోటల పెంపకం ప్రారంభించవచ్చు.

### స్థానిక సంస్థల సమైక్య సదస్సు

రాష్ట్రంలోని మునిసిపల్ ఛైర్మన్లందరినీ పార్టీల కతీతంగా ఒక త్రాటి మీదకు తెచ్చి, హక్కుల ఉద్యమం నడిపిన ఛైర్మన్ల సంఘం అధ్యక్షుడు ఆనం వివేకానంద రెడ్డి ఇప్పుడు పంచాయితీ సర్పంచ్‌లు, మండలాధ్యక్షులు, జిప ఛైర్మన్లనూ కలిపి స్థానిక సంస్థల సమైక్య వేదిక రూపొందించ డానికి ప్రయత్నిస్తున్నారు. ఇందుకు ప్రారంభంగా 13 తేది నెల్లూరులో నాలుగు జిల్లాల సదస్సు జరుగు తుంది.

### తుమ్మల నోటి పొగరు

కనుపూరు కాలువకు నీరు వదలడానికి నెల్లూరు వచ్చిన ఇరిగేషన్ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు – ఒక పోలీస్ సబిన్స్‌పెక్టర్‌ను బండ బూతులు తిట్టి వెళ్లాడు. ఆయన కోపానికి పెద్ద కారణం కూడా లేదు. తన కార్యక్రమ వివరాలు తెలుసుకో కుండా తన ఎస్కార్ట్‌గా వచ్చాడన్నదే కారణం. అందుకాయన వాడిన భాష పరమ నీచమైనది. ఆ ఎస్ఐ – నారాయణ రావు – కలెక్టర్‌కు, ఎస్‌పికి ఫిర్యాదు చేసినా వారు అతడ్ని సర్దారు తప్ప మంత్రిని అడిగే సాహసం చేయలేక పోయారు. అడిగితే తమనూ అదే భాషలో తిడతాడని భయ పడ్డారేమో మరి; తిట్టినా వీరు చేయగల్గిందేమీ లేదు – ఛీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు చేసుకో వలసిందే.

### మంత్రితో కొమ్మి మాటల పోట్లాట

కనుపూరు కాలువ సభలోనే మంత్రి చంద్రమోహన రెడ్డి, ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడుల మధ్య సరస సంభాషణ జరిగింది. జన్మభూమి నిధులన్నీ ఆత్మకూరుకు తరలించుక పోతున్నావని లక్ష్మయ్య నాయుడ్ని మంత్రి తప్పు పడితే – డ్రెయిన్ రిపేరు పనులన్నీ నువ్వు లాక్కు వెళ్తున్నావని మంత్రిని నిలదీశారు ఎమ్మెల్యే. వీరిద్దరి మాటల పోట్లాట జనం ఆసక్తిగా విని ఆనందించారు.

జన్మభూమిలో 30 కోట్ల పనులు జరిపించిన కొమ్మి లక్ష్మయ్య నాయుడు – 30 ఎన్నికలకు సరిపడా ఆర్జించాడని జిల్లాలో తతిమా ఎమ్మెల్యే లందరికీ కుళ్లుగా వుంది. ఇంత స్వల్ప కాలంలో ఎమ్మెల్యే వంటి చిన్న పదవిని అడ్డం పెట్టుకొని కోటీశ్వరుడుగా ఎదిగే విద్య తమకు పంట బట్టలేదే అన్నది వారి కడుపు మంట. లక్ష్మయ్య నాయుడుకూ నోరు పెద్దది కాబట్టి – మంత్రి చేసిన చిన్న కామెంట్‌కు ఇంత పెద్ద రభస జరిగింది. అట్లయినా ఒకరి జాతకాలు మరొకరు బయట పెట్టుకున్నారు – సంతోషం!

### తుఫాన్ భయం

బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఏ క్షణంలోనైనా తుఫాన్‌గా మారి నెల్లూరుపై పడవచ్చునని భయపడ్తున్నారు. అది నాలుగు రోజుల నుంచి అల్పపీడనంగానే వుంది; దాని ఫలితంగా జిల్లా అంతా విస్తృతంగా వానలు పడుతున్నాయి. చెరువులన్నీ నిండి పోయాయి. ఎక్కడ చూసినా నీళ్లే. వరుణ దేముడు ఇక్కడితో శాంతిస్తే – జిల్లాకు అమృతోపమానం; ఇంకా కురిపిస్తే చెరువులు తెగిన వార్తలు, గండ్లు పడిన సంఘటనలు వినవలసి వస్తుంది.

కొత్తగా వేసిన వరినాట్లు ప్రమాదంలో పడివున్నాయి. ఒకటి రెండు రోజులు తెరిపి ఇచ్చి, నీరు తగ్గితే తప్ప, అవి పాచి పట్టిపోతాయి. రైతులకు మళ్లీ నారువేత ఖర్చు తప్పదు.

### 11 నెలల్లో 8 మంది ఖైదీల చావు

నెల్లూరు జైలు ఖైదీల పాలిట మృత్యు రూపంగా తయారైంది. గత 11 నెలల్లో 8 మంది ఖైదీలు అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. గత మూడు రోజుల్లో – ఆర్. కొండయ్య (25), కె. శ్రీరాములు (35), ఎం. వెంకటేశ్వర్లు (40) అనే ముగ్గురు ఖైదీలు వరుసగా చనిపోయారు.

జైలులో పెట్టె తిండి పశువులు కూడా తినడానికి సందేహించేంత హీనంగా వుండడం; డాక్టర్ నిర్లక్ష్యం; పారిశుధ్యం మృగ్యం కావడం ఈ చావులకు కారణ మంటున్నారు.

### జమీన్‌రైతు అడ్రసు మార్పు

జమీన్‌రైతు కార్యాలయం నిప్పో ఎదురు సందు నుంచి పొగతోటలోని ఎల్ఐసి ఆఫీసు ప్రక్కన మిద్దె మీదకు మారింది. పాఠకులు, ప్రకటన కర్తలు గమనించ మనవి. ఫోన్ నంబరు పాతదే –

**327354**

### దువ్వూరు ఆదిశేషారెడ్డికి అనారోగ్యం

ముత్తుకూరు గ్రామాలలో పాతకాలంలో కీలక రాజకీయ వాదిగా ఒక వెలుగు వెలిగిన దువ్వూరు ఆదిశేషారెడ్డి అనారోగ్యం పాలైనారు. గుండెపోటు వచ్చిందాయనకు. ఇప్పుడు ఫర్వాలేదు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆశిద్దాం!


SADHANA PUBLIC SCHOOL, NELLORE
సాధన

హోల్‌సేల్ రేట్లకే రిటైల్ అమ్మకం
పట్టు – ఫ్యాన్సీ చీరలు, చుడీదార్స్ మరియు సూటింగ్స్, షర్టింగ్స్
చందన శారీ మందిర్
లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూం
వినాకిన్ సూపర్ మార్కెట్ - G.T. రోడ్, నెల్లూరు
అతి తక్కువ ధరలకే

మ్యారేజ్ సీజన్ సందర్భముగా లేటెస్ట్ సూటింగ్స్, షర్టింగ్స్ జెంట్స్ రెడీమేడ్స్‌కు విచ్చేయండి
Raymond | DIGJAM | OCM | Louis Philippe | Van Heusen | Sero Shirts | City Shirts | NEWPORT | Cremberg | duke | PETER ENGLAND
విమల్ జంక్షన్
కాపువీధి, నెల్లూరు-1.
ఫోన్ : 325420

CROWN TV
EXCHANGE OFFER
CROWN SILVER JUBILEE YEAR 1972-1996
* రూ. 9,500/- మాత్రమే





CT 201 R 51 CMS
* మీ పాత కలర్ టి.వి. ఇచ్చి అతి తక్కువ ధరలో క్రొత్త కలర్ టి.వి. పొందండి
ఆథరైజ్‌డ్ డీలర్ :
స్టీరియో సౌండ్స్
ట్రంక్‌రోడ్, నెల్లూరు.
ఫోన్ : 325428




కీ. శే. తూపిలి సుందరరామిరెడ్డి
మరణం: 30-10-1997

## అశ్రునివాళి

శాంతస్వభావి, అశేష బంధుమిత్రుల ప్రేమానురాగాలు చూరగొన్న స్నేహవాత్సల్యుడు, న్యాయవాది, వి.ఆర్. కాలేజి మరియు హైస్కూలు కమిటీ అధ్యక్షులైన మా మామ

**శ్రీ టి. సుందరరామిరెడ్డి గారు**

తే 30-10-97 దిన పరమపదించినారు. అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ ... వారి పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించు చున్నాను.

నాగారెడ్డి శ్రీనివాసులు రెడ్డి B.Sc., B.L., అడ్వకేటు

కమతం శ్రీనివాసులు రెడ్డి B.E.,

S.R. ADS, Ph: 329313.

ఉపకరీయులు

పెద్దకర్మ తే 13-11-97 ది గురువారము, నెల్లూరు గాంధీనగర్‌లోని

# ప్రేమించే టైం లేదు: రవళి

అందం, అణుకువ ఉన్న హీరోయిన్ రవళి ఈ మధ్య మద్రాస్ స్టూడియోలో ఒక షూటింగ్ గ్యాప్‌లో కనపడింది. పెళ్లి - ప్రేమ విషయాల మీద రెండు ప్రశ్నలడిగితే తడుముకోకుండా జవాబు చెప్పిందామె! నా వయసు టీనేజ్ దాటిందని తెలుసు; కాని ఎవర్నీ ప్రేమించలేదు. ఆ తీరిక అసలు లేదు. ప్రేమించే వయసులో వేషాల గూర్చి ఆలోచిస్తుండినాను. ఏ దర్శకుని సినిమాలో నటిస్తే హిట్ అవుతుంది - ఏ కథను ఒప్పుకోవాలన్న ఆలోచన మినహా అప్పుడు మరో ధ్యాసలేదు. ఈ విధంగా చెబుతున్నానని నన్ను ప్రేమద్వేషిగా జమకట్టకండి అని వివరణ ఇచ్చింది రవళి.

### నాగార్జునను ఛాన్స్ అడిగిన కృష్ణవంశీ!

'నిన్నే పెళ్లాడతా' చిత్ర విజయంతో అందనంత ఎత్తుకు వెళ్లిపోయారు దర్శకుడు కృష్ణవంశీ. అప్పట్లో చాలా మంది నిర్మాతలు తమ చిత్రాలకు దర్శకత్వం వహించమని కోరినా ఒప్పుకోకుండా స్వంతంగా 'సింధూరం' చిత్రం నిర్మించారు. ఆ చిత్రం 'ఫ్లాప్' కావడంతో ఇప్పుడెవరూ కృష్ణవంశీని పట్టించు కోవడం లేదు. ఈ మధ్య నాగార్జున మళయాళంలో హిట్ అయిన 'చంద్రలేఖ' చిత్రం తెలుగులో నిర్మించను ప్రివ్యూ ఏర్పాటు చేశారు. ఈ షోకు కృష్ణవంశీ కూడా వెళ్లారు. బయటకు వస్తున్నప్పుడు ఈ చిత్రానికి

తాను దర్శకత్వం వహిస్తానని 'నాగార్జున'ను కృష్ణ వంశీ అడిగారు; ఆయన కాదనలేక ఈ బాధ్యతలు అప్పచెప్పారట. నాగార్జున స్వంతంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్లను ఎంపిక చేయాల్సి వుంది.

### దర్శకుడిగా మారిన నటుడు

సినిమా రంగానికి వచ్చిన తొలిరోజుల్లో చిరంజీవి, హరిప్రసాద్, సుధాకర్ ఒకే రూంలో ఉండేవారు. ముగ్గురూ హీరోలుగా ఛాన్సులు సంపాదించినా చిరంజీవి ఒక్కడే సూపర్‌స్టార్‌గా నిలదొక్కు కున్నాడు. 'శివరంజని' వంటి మంచి చిత్రంలో హీరోగా నటించిన హరిప్రసాద్‌కు తరువాత మంచి అవకాశాలు రాలేదు. నటుడుగా సక్సెస్‌ను సాధించలేక పోయిన హరిప్రసాద్ దర్శకునిగా తన అదృష్టాన్ని పరీక్షించుకో నున్నాడు. కన్నడంలో ఆయన నిర్మించే ఒక చిత్రంలో మాధవి, అర్చన, పృధ్వీరాజ్ ఇప్పటి వరకు ఎంపికైన తారాగణం. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే బాధ్యతలు కూడా హరిప్రసాద్ నిర్వహిస్తున్నారు.

# శిల్పకు రెండు లక్షల కోట్

సాహస వీరుడు - సాగరకన్య ఫేమ్ హీరోయిన్ శిల్పాశెట్టి నిర్మాతల చేత విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టిస్తుంది. ఈ మధ్య ఆమె 'ధడ్కన్' అనే హిందీ సినిమాలో నటిస్తూ నిర్మాత చేత రెండు లక్షల రూపాయల విలువ చేసే 'ఫర్ కోట్' కొనిపించింది. అంత ఖరీదు పెట్టి 'ఆ కోటు కొనకపోతే ఏమి' అని నిర్మాత గోణిగినా వినలేదట ఆమె...! రెండు లక్షలిచ్చి నాకోసం కోటైనా కొనలేనివాడివి; కోట్లు పోసి సినిమా ఎలా తీస్తావని ఎగతాళి చేసే సరికి, నిర్మాతకు కొనివ్వక తప్పలేదు.


అంతర్జాతీయ స్థాయి గల సంస్థ నుండి ప్రపంచ స్థాయి నాణ్యత

సిమెంట్ల రంగంలో సింహం

ISO 9002 COMPANY

ప్రియా సిమెంట్

ప్రియదర్శిని సిమెంట్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పత్తి


# ప్రేమంటే నాకు భయం: కదిర్

హృదయం, ప్రేమలేఖ వంటి హిట్ సినిమాలు రూపొందించిన దర్శకుడు కదిర్‌కు ఇంకా పెళ్లికాలేదు. అద్భుతమైన ప్రేమ చిత్రాలు రూపొందించిన ఈ దర్శకుడికి ప్రేమించడ మంటే భయమట. కొన్ని వందల 'ప్రేమలేఖలు' వ్రాసుకొని ఎవరికి పోస్ట్ చేయాలో అర్థంకాక, అన్నీ అట్టిపెట్టు కొన్నారట. కదిర్‌కు పెద్దలు పెళ్లి సంబంధం చూస్తున్నారు. ప్రేమ చిత్రాలు తీసే మీకు పెద్దలు పిల్లను చూడడమేమిటని కదిర్‌ని అడిగితే - పెళ్లికి ముందు ప్రేమించడం అందరికీ సాధ్యపడదు. బజార్లో ఒక షర్టు చూస్తాం; బాగుందని ముచ్చట పడితే డబ్బులిచ్చి కొంటాం. అది డబ్బుకు సంబంధించింది. ఒకమ్మాయిని చూసి పెళ్లి చేసుకోవాలను కొంటాం. కాని ఆ అమ్మాయిని వెంటనే అందుకోలేం. అది మనసుతో ముడిపడింది. సామాజిక కట్టుబాట్లతో కూడు కొన్న వ్యవహారం. సో... పెళ్లి చేసుకొన్నాక ప్రేమించడం మంచిదను కొంటున్నానని వివరించాడు.

## మద్రాసు సినిమా

### కోర్టులో జరిమానా కట్టిన రెహమాన్

తెలుగు చిత్రాల్లో రఘు పేరిట నటిస్తుండే రెహమాన్ ఈ మధ్య ఒక కేసులో ఇరుక్కొన్నాడు. కార్లో బెంగుళూరు వెళ్తుండగా, వేలూరు వద్ద ఒక మహిళను ఢీకొట్టాడు. ఆమెకు కాలు విరగ్గా, వైద్యం కూడా చేయించాడు. కాని రెహమాన్‌ను వదలకుండా పోలీసులుకేసు బుక్ చేశారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి 800 రూపాయల జరిమానా విధించి విముక్తిని ప్రసాదించాడు. పాపం... ఈ కేసు గొడవతో రెహమాన్ సినిమాల్లో నటించడానికి ఒప్పుకోలేదు. మరీ ఇంత భయపడే హీరోలుంటారా?

### వందేమాతరం ఆల్బమ్‌లో మార్పులు చేర్పులు

స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా సంగీత దర్శకుడ రెహమాన్ 'వందేమాతరం' ఆల్బమ్‌ను తయారు చేశాడు. ఈ ఆల్బమ్ భారత దేశంలో విపరీతంగా అమ్ముడు పోయింది. దాన్ని విదేశాల్లో కూడా

కొరవ 10 పేజీలో

# అసహజాల పుట్ట: దేవుడు

## చిత్రసమీక్ష

***

గిద్దలూరు గోపాలరావు

"దేవుడు చిత్రంలో చూడతగ్గ అంశం ఒక్కొటె ఒక్కటుంది. అది దేవుడి పాత్రలో హీరో బాలకృష్ణ నటన. ఈ దేవుడు వట్టి అమాయకుడు - తాళి బొట్టుకు తాయెత్తుకు తేడాతెలియని తెలివి తక్కువ దద్దమ్మ. తాళి బొట్టును తాయెత్తు అనుకొని ఇద్దరు హీరోయిన్ల మెడలో తాళి కట్టేస్తాడు. ఈ పాత్ర చిత్రీకరణ మొదటి నుంచి చివరి వరకు అమాయకంగానే సాగటం వల్ల ముఖం మొత్తినట్లనిపిస్తుంది. ఒక విధంగా చిత్రం బలహీనతకు ఈ పాత్ర కొంత కారణమని పిస్తుంది. అలాంటి బలహీనమైన పాత్రకు బాలకృష్ణ తన నటనతో బలం కూర్చి నిలబెట్టాడు. ఫైటింగులూ దంచేసి తన అభిమానిని కాపాడుకున్నాడు.

బాలకృష్ణ నటన తప్ప ఈ చిత్రంలో చూడదగిందికాని, చెప్పుకో దగింది కానీ ఏదీ లేదు. ఈ చిత్రానికి ప్రధాన బలహీనత జనార్ధనమహర్షి రాసిన కథ. అది చాలా అసహజంగా [illegible] సన్నివేశాలూ, దృశ్యాలూ ఇంకా విచిత్రంగా, అసహజంగా దర్శన మిస్తాయి. మచ్చుకు ఒక సన్నివేశాన్ని చూడండి. సర్వేశ్వరరావు అనే రాజకీయ నాయకుడప్పటికే మూడు ఎన్నికల్లో పలుకుబడి గల పెద్దరాయుడు సహాయంతో ఎమ్మెల్యేగా గెలిచి వుంటాడు. నాలుగో పర్యాయం కూడా గెలిపించమని పెద్దరాయుడిని కోరుతాడు. అందుకు రాయుడు అంగీకరించడు. అప్పుడు సర్వేశ్వరరావు తన కూతురు శాంతిని, రాయుడు ఇంట్లో వుంచి, ఎలక్షన్స్‌లో తనని గెలిపించమని కోరుతాడు. ఈ తాకట్టు విషయం ఎంత విచిత్రంగా, అసహ్యంగా వుందో చూడండి. కూతుర్ని తాకట్టు పెట్టే [illegible] పెద్దరాయుడు కన్నా బుద్ధి వుండనక్కర్లేదా? ఇలాంటి విచిత్రాలు చిత్రం నిండుగా వున్నాయి.

హీరో దేవుడి పాత్ర మొదలుకొని, ఇద్దరు హీరోయిన్లు శాంతి, మాధవి పాత్రలు, పెద్దరాయుడు పాత్ర, రాజకీయ నాయకులు సర్వేశ్వరరావు, పుండరీకాక్షయ్య పాత్రలు చాలా కృత్రిమంగా, నిరర్థకంగా కుదిరాయి. దేవుడి పాత్ర బాలకృష్ణ పుణ్యాన కాస్త నిలబడింది. మిగతా పాత్రలన్నీ కథా బలహీనతతో, సన్నివేశాల అసహజత్వంతో బలైపోయి, ఆ పాత్రధారులను కూడా బలితీసు కున్నాయి.

బలహీనమైన కథతో కూడుకున్న ఈ చిత్రానికి దర్శకత్వం చేపట్టడమే రవిరాజా పినిశెట్టి చేసిన పెద్దపొరపాటు. ధైర్యం చేసి తలకు కట్టుకున్నవాడు తన బుద్ధి బలంతో కథలోని బలహీనతను సరిదిద్ది కథనాన్ని [illegible]

తే 8-11-1997 ది శనివారం, ఉ॥ గం. 10.30 ని॥లకు,

నెల్లూరు జిల్లా, మనుబోలు గ్రామం వద్ద మేము నిర్మించిన

# "పామాయిల్ ఫ్యాక్టరీ"

ప్రారంభోత్సవ శుభసందర్భంగా అందరికీ

మా శుభాభివందనములు.

మీ

సామంతు గోపాలరెడ్డి
ఛైర్మెన్

ఆదాల రాఘవరెడ్డి
డైరెక్టరు

జె.యస్. రెడ్డి
మేనేజింగ్ డైరెక్టరు

జె.కె. రెడ్డి
డైరెక్టరు

# సింహపురి ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రై లిమిటెడ్

7&8, జె.కె.కాలనీ, పొదలకూరు రోడ్, నెల్లూరు - 524 004. ☎ 321939, 321949.

# క్లాసిక్ కోట్ షాపి

(14, ఫేజ్ II, ఆటోనగర్, నెల్లూరు) ఫోన్: (S) 324240





శ్రీ రామ్‌మోహన్‌రెడ్డి
Managing Partner
క్లాసిక్ కోట్ షాపి

భారతదేశంలో 2,000 కోట్లకు పైగా టర్నోవర్ కలిగిన ప్రముఖ ఎంఆర్ఎఫ్ సంస్థ బేయర్ జర్మనీ వారి సహకారంతో నెల్లూరు మరియు ప్రకాశం జిల్లాలలో ప్రవేశపెట్టబడిన ఏకైక 100% పాలీ యురేథిన్ కార్ పెయింటింగ్, మీ పాత కార్లను అద్భుతమైన సరికొత్త కార్లుగా మార్చే సాటిలేని సాంకేతిక ప్రక్రియను క్లాసిక్ కోట్ షాపి టింకరింగ్ మరియు పెయింటింగ్ చేసి మీకు అందిస్తుంది

## మా ప్రత్యేకతలు:

1. ఎంఆర్ఎఫ్ పెయింట్ కంపెనీలో అనుభవం పొందిన పనివారిచే పెయింటింగ్ చేయుట
2. ఏ వాతావరణములోనైనను (వర్షంలోనైనను) పెయింటింగ్ చేయుటకు మా వద్ద HEATER CHAMBER కలిగియున్నది.
3. [illegible] AUTO GARRAGE తో అనుభవం పొందిన టింకరింగ్ పనివారిచే టింకరింగ్ చేయించుట